News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :361 | ఖమ్మం | శుక్రవారం ఫిబ్రవరి 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మిగులు రాష్ట్రం అప్పులపాలు

- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందన్న నిర్మలా సీతారామన్
- ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగలేదని స్పష్టీకరణ
- కేంద్రం ఎన్నో ఇచ్చినా తెలంగాణ పరిస్థితి ఏమీ మారలేదు
- ఇందిరాగాంధీ గెలిచిన మెదక్‌కు రైల్వే స్టేషన్ ఇచ్చింది ప్రధాని మోదీనే
- రాజ్యసభలో ఆర్థికమంత్రి నిర్మల

వివరాలు 2లో..






## 500 సర్కారు బడుల్లో ఏఐ ఎడ్యుకేషన్

- మరిన్ని కొలువులు
- కృత్రిమ మేధకు అధిక ప్రాధాన్యం
- ఏఐ సిటీలో దిగ్గజ కంపెనీలు
- మైక్రోసాఫ్ట్ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ సెంటర్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వంతో మైక్రోసాఫ్ట్ ఒప్పందం

### మైక్రోసాఫ్ట్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణ



పౌర సేవలు, పాలనలోనూ కృత్రిమ మేధ

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు ఉపాధి

హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతం

భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌దే

మైక్రోసాఫ్ట్ కొత్త భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

వచ్చే మూడేండ్లలో 93 లక్షల ఇండ్లకు ఇంటర్నెట్: మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

- రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్
- ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన రోజుల వ్యవధిలోనే రాష్ట్రపతి పాలన
- జాతుల మధ్య ఘర్షణతో అట్టుడుకుతున్న మణిపూర్

వివరాలు 2లో..



## ట్రంప్‌తో మోదీ భేటీ

మస్క్, అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్ట్జ్‌తోనూ చర్చలు



వాషింగ్టన్: అమెరికా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల తరువాత వారిరువురి మధ్య చర్చలు మొదలయ్యాయి. అంతకుముందు ప్రధాని మోదీ పలువురు కీలక వ్యక్తులతో వరుస భేటీలు నిర్వహించారు. భద్రత, వాణిజ్యం సహా పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు.

వివరాలు 2లో..

## భాజపాలో వేధింపులు భరించలేకపోతున్నా

వెళ్లిపో.. అంటే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా: ఎమ్మెల్యే రాజాసింగ్



"2014లో పార్టీలో చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక భరించలేకపోతున్నా. పార్టీకి అవసరం లేదు వెళ్లిపో అని చెబితే ఇప్పటికిప్పుడు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా" అని గోషామహల్ భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడారు. గోల్కొండ జిల్లా భాజపా అధ్యక్ష పదవిని ఎస్సీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని సూచించగా, తాను సూచించిన పేర్లను పక్కనపెట్టి..

వివరాలు 2లో..

## ఫాంహౌస్‌లో కోడి పందేలు.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీకి నోటీసులు

- మొయినాబాద్ కోడి పందేల కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీకి పోలీసుల నోటీసులు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసుల నోటీసులు
- కోడి పందేల నిర్వహణపై వివరణ ఇవ్వాలని పేర్కొన్న పోలీసులు
- మొయినాబాద్ మండలంలో క్యాసిన్, కోడిపందేల నిర్వహణ కేసులో పలువురి అరెస్ట్

వివరాలు 2లో..





## 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 19న బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం
- తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- త్వరలో బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుక
- సిల్వర్ జూబ్లీ వేడుక, పార్టీ సభ్యత్వ నమోదు, ప్రభుత్వ వైఫల్యాలపై భేటీలో చర్చించే అవకాశం

వివరాలు 2లో..

## విద్యార్థులతో పవన్ కల్యాణ్ సెల్ఫీ..



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఆయన తమిళనా డులో పర్యటిస్తున్నారు. కుంభకోణం లోని ఆదికుంభే శ్వరర్ ఆలయాన్ని

వివరాలు 2లో..

## ఎంత డిమాండున్నా నిరంతర విద్యుత్ సరఫరా

- వ్యవసాయ బోర్లకు మీటర్ల ప్రసక్తే లేదు
- ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఈ నెల 10న 15,998 మెగా వాట్లకు చేరినా ఎక్కడా అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ లభ్యత 21,398 మెగావాట్ల వరకు ఉన్నందువల్ల నిరంతర సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ

వివరాలు 2లో..

## తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మంత్రి ఆళ్ల నాని

- ఉండవల్లిలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆళ్ల నాని
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు
- కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇతర నాయకులు



మాజీ మంత్రి ఆళ్ల నాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లికి వెళ్లిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబునాయుడు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సుజయ్ కృష్ణ రంగారావు పాల్గొన్నారు.

## ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం

- తైవాన్ అధికారుల బృందంతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్‌తో మంత్రి చర్చలు
- ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరిన మంత్రి
- ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

వివరాలు 2లో..





## అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు.. భయపడాల్సిన పనిలేదు

- ఏపీలో అంతకంతకూ విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ వైరస్
- ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతి
- ఏపీలో భారీగా పడిపోయిన చికెన్ ధరలు
- అనవసర అపోహలకు గురికావద్దని మంత్రి అచ్చెన్నాయుడు సూచన
- ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదన్న మంత్రి

వివరాలు 2లో..

# 500 సర్కారు బడుల్లో ఏఐ ఎడ్యుకేషన్

యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)కే ప్రాధాన్యం పెరుగుతుందని, అందులో తెలంగాణ విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీని నెలకొల్పుతోందన్నారు. దిగ్గజ కంపెనీలు ఇందులో తమ కేంద్రాలను నెలకొల్పడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మక కంపెనీ 'మైక్రోసాఫ్ట్'కి చెందిన రెండో కార్యాలయం హైదరాబాద్‌లో ఉందని, ఇప్పుడు దీన్ని విస్తరించడం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని మైక్రోసాఫ్ట్ కార్యాలయ విస్తరణలో భాగంగా 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నూతన ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐ సిటీలో తమ కంపెనీ కేంద్రం ఏర్పాటుపై మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఇటీవలే 25 ఏళ్లు పూర్తిచేసుకున్న దిగ్గజ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఇండియా హైదరాబాద్‌తో సన్నిహిత, సుదీర్ఘ అనుబంధాన్ని కొనసాగిస్తోంది. మైక్రోసాఫ్ట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. 'అడ్వాంటా (ఐ) జీఈ తెలంగాణ'ను ప్రారంభించడంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఇందులో ఏఐ ఫౌండేషన్ అకాడమీ కూడా ఉంది. ఈ భాగస్వామ్యంతో 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ విద్యను ప్రవేశపెట్టనున్నాం. సుపరిపాలన, ప్రజాసేవ కోసం కూడా ఏఐని ఉపయోగిస్తాం. ఇది మా స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను అందిస్తుంది. మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటుతో నాలెడ్జ్ హబ్, క్లౌడ్ ఆధారిత మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**హైదరాబాద్ అంటే భవిష్యత్తు: శ్రీధర్‌బాబు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధితో కూడిన ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్ అంటే ఒక నగరం కాదని.. భవిష్యత్తు అని మంత్రి అభివర్ణించారు. "సాఫ్ట్‌వేర్ సేవలు, నైపుణ్యమున్న మానవ వనరులను అందించడమే కాదు.. సత్య నాదెళ్ల లాంటి ఎంతో మంది గ్లోబల్ టెక్ లీడర్లను తయారు చేసింది. ఏఐ సిటీ, డేటా సెంటర్లు, ఏఐ యూనివర్సిటీ, అధునాతన టెక్నాలజీలకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీల ఏర్పాటుతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ గ్లోబల్ టెక్ సిటీగా మారబోతోంది" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ ప్రతినిధి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో మా నూతన ప్రాంగణం ఏర్పాటుతో.. భారతదేశం ఏఐలో మొదటి దేశంగా మారాలనే దార్శనికతపై మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ నైపుణ్య అవకాశాలను వేగవంతం చేయడానికి మా భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమం అనంతరం సీఎం, మంత్రి, ఎమ్మెల్యే తదితరులకు రాజీవ్‌కుమార్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన ప్రాంగణంలో సీఎం, మంత్రి, అధికారులు కలియతిరిగారు. మైక్రోసాఫ్ట్ నూతన ఆవిష్కరణల ల్యాబ్‌లో పరిశోధనలను పరిశీలించారు.

**మరో 4,800 మందికి ఉద్యోగావకాశాలు**

**1.2 లక్షల మందికి ఏఐలో శిక్షణ**

**కార్యాచరణ ప్రకటించిన మైక్రోసాఫ్ట్**

హైదరాబాద్‌లో నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం సందర్భంగా మైక్రోసాఫ్ట్ తమ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా ఏఐ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ భారతదేశంలో ఇప్పటికే 20 వేల మందికి పైగా నిపుణులను నియమించింది. వీరిలో సగానికి పైగా హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు. 11 లక్షల చ.అ. విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో నిర్మించిన కొత్త భవనం ప్రారంభంతో మైక్రోసాఫ్ట్ మరో 4,800 మంది ఉద్యోగులను నియమించుకోవాలని యోచిస్తోంది. 'అడ్వాంటా(ఐ) జీఈ తెలంగాణ' కార్యక్రమం పేరిట మైక్రోసాఫ్ట్.. 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు ఏఐ ఫౌండేషన్స్ అకాడమీని ప్రారంభిస్తోంది. 'ఏఐ-ఇండస్ట్రీ ప్రో' పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20 వేల మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది. 'ఏఐ-గవర్న్ ఇనీషియేటివ్' పేరుతో దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాల్లో శిక్షణ ఇస్తుంది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో 'ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'ని స్థాపించనుంది. ఏఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఏఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేల మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులను అందుబాటులో ఉంచుతుంది. రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో రాబోయే సంవత్సరాల్లో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్‌గా అవతరించనుంది. దీనికి సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ గురువారం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. 2025 జనవరిలో సీఎం రేవంత్‌రెడ్డి.. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్ సత్య నాదెళ్ల మధ్య జరిగిన సమావేశ ఫలితమే ఈ ఒప్పందమని ప్రభుత్వం పేర్కొంది.

## ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల

# అభివృద్ధికి తైవాన్ సహకారం

ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేశ్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకా రం గురించి మంత్రి వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014-19 వరకూ తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే వీటిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పని చేస్తున్నామని నారా లోకేశ్ అన్నారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపం చవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికలతో ఉన్నాయని, ఆ కంపెనీలు ఆంధ్రప్రదే శ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే

విధంగా పూర్తి సహకారం అంది స్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సస్ ఇండో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# మిగులు రాష్ట్రం అప్పులపాలు

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమీ చేయడంలేదని కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించి విభజన చట్టంలోని హామీలు నెరవేర్చినట్లు చెప్పారు. తాము ఎంతో చేసిన తర్వాత కూడా తెలంగాణ పరిస్థితి ఏమీ మారలేదని పేర్కొన్నారు. విభజన అనంతరం రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పాలకులు అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. రాజ్యసభలో గురువారం బడ్జెట్‌పై జరిగిన చర్చకు బదులిస్తూ వరంగల్‌కు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద 2024 ఆగస్టులో జహీరాబాద్‌కు పారిశ్రామిక నోడ్ కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందని వివరించారు. కాంగ్రెస్ సభ్యురాలు రేణుకాచౌదరి లేచి విభజన హామీలు ఏం నెరవేర్చారో చెప్పాలని ప్రశ్నించడంతో ఆర్థికమంత్రి రాష్ట్రానికి కేంద్రం చేసిన పనులపై సుదీర్ఘంగా వివరించారు.

"విభజన తర్వాత రెవెన్యూ మిగులుతో ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల్లో మునిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నో చేసిన తర్వాత కూడా రాష్ట్రం ఈ పరిస్థితికి వచ్చింది. ఈ విషయంలో నేను ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొనే చెబుతున్నా. విభజన చట్టం ప్రకారం సమ్మక్క సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశాం. బీబీనగర్‌లో ఎయిమ్స్‌కు పునాదివేశాం. 2014 తర్వాత రాష్ట్రంలో 2,605 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించాం. భారత్‌మాల ప్రాజెక్టు కింద నాలుగు గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. రైల్వే ప్రాజెక్టులకు రికార్డు స్థాయిలో రూ.5,337 కోట్ల బడ్జెట్ కేటాయించాం. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు ఎర్రుపాలెం-నంబూరు, మల్కాన్‌గిరి-పాండురంగాపురం రైల్వేలైన్లు మంజూరు చేశాం. 2014 నుంచి రాష్ట్రంలో 753 కిలోమీటర్ల కొత్త ట్రాక్ నిర్మించాం. 5 వందే భారత్ రైళ్లను తెలంగాణ నుంచి ప్రారంభించాం. 40 రైల్వేస్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన కింద 2 లక్షల ఇళ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్ మిషన్ కింద 31 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశాం. జల్ జీవన్ మిషన్ కింద 38 లక్షల ఇళ్లకు కుళాయి నీటి సౌకర్యం కల్పించాం. 82 లక్షల ఆయుష్మాన్ కార్డులు అందించాం. 199 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేశాం. 1.2 లక్షల జన్‌ధన్ ఖాతాలు తెరిచాం. 75 లక్షలకుపైగా ముద్రా ఖాతాలు మంజూరు చేశాం. విభజన చట్టం ప్రకారం 9 వెనుకబడిన జిల్లాలకు ఆరేళ్లలో రూ.2,700 కోట్లు అందించాం" అని ప్రకటించారు.

"ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్‌కు తొలి రైల్వే స్టేషన్ ఇచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుంది. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించింది కూడా ఆయనే. ప్రతీదీ చేతల ద్వారా చూపాం" అని నిర్మలాసీతారామన్ వివరించారు.

**సమస్యలను దాటవేసేలా నిర్మల ప్రసంగం: అనిల్‌కుమార్**

నిర్మలాసీతారామన్ ప్రసంగాన్ని కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ తప్పుపట్టారు. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలకు సమాధానం చెప్పకుండా దాటవేసేలా ఆమె ప్రసంగం ఉందని గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. "కేసీఆర్ కుటుంబ దుష్పరిపాలన, ఆర్థిక అవకతవకల కారణంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. రాష్ట్రానికి ముఖ్యమైన బయ్యారం స్టీల్ ప్లాంట్, విభజన చట్టంలో ప్రకటించిన పలు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో కేంద్రం విఫలమైంది. కేంద్ర పన్నుల వాటాలో న్యాయబద్ధమైన వాటా దక్కడంలేదు. దీనివల్ల అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి." అని అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌ను ఇప్పటికే సాగనంపారు**

ఇతర కాంగ్రెస్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో నిర్మలాసీతారామన్ వారిపై ఎదురుదాడికి దిగారు. "దేశ ప్రజలు కాంగ్రెస్‌ను ఇప్పటికే ప్రభుత్వం నుంచి సాగనంపేశారు. కాంగ్రెస్‌ను రద్దుచేసి రాజకీయాల నుంచి బయటికెళ్లిపోవాలని మహాత్మాగాంధీ 1947లోనే చెప్పారు. రాజకీయాలకు ఆ పార్టీ అవసరం లేదని ఆయన అప్పుడే ప్రకటించినా ఇప్పటికీ భారతీయ రాజకీయ చూరు పట్టుకొని కాంగ్రెస్ వేలాడుతోంది" అని నిర్మలాసీతారామన్ ధ్వజమెత్తారు.

# ట్రంప్‌తో మోదీ భేటీ

ట్రంప్ 2.0 సర్కారులో కీలక పాత్ర పోషిస్తున్న స్పేస్‌ఎక్స్ సీఈవో, అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) అధినేత ఎలాన్ మస్క్ వాషింగ్టన్‌లో మోదీతో సమావేశయ్యారు. మోదీ బస చేసిన ప్రఖ్యాత బ్లేయర్‌హౌస్‌కు ఆయన గురువారం తన ముగ్గురు పిల్లలతో కలిసి వచ్చారు. ప్రధానితో సమావేశంలో ఆత్మీయంగా మాట్లాడారు. అంతరిక్షం, సాంకేతికత, నవకల్పనలు సహా పలు అంశాలపై మస్క్‌తో చర్చించినట్లు మోదీ 'ఎక్స్'లో తెలియజేశారు. 'కనిష్ఠ ప్రభుత్వం.. గరిష్ఠ పాలన' కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలు, తీసుకొస్తున్న సంస్కరణలను ఆయనకు వివరించినట్లు చెప్పారు. మరోవైపు- అమెరికా జాతీయ భద్రతా సలహాదారు (ఎన్‌ఎస్‌ఏ) మైఖేల్ వాల్జ్ కూడా మోదీతో సమావేశమయ్యారు. సంబంధిత వివరాలను ప్రధాని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. భారత్-అమెరికా సంబంధాల్లో రక్షణ, సాంకేతికత, భద్రతా రంగాలు చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. వాటిపై వాల్జ్‌తో చర్చలు ఫలప్రదంగా సాగాయని తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ), సెమీకండక్టర్లు, అంతరిక్షం తదితర రంగాల్లో ఇరు దేశాలూ పరస్పర సహకారం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. వాల్జ్‌ను భారత్‌కు గొప్ప స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ భేటీల్లో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి కూడా మోదీతో సమావేశమయ్యారు.

**తులసీ గబార్డ్‌కు మోదీ శుభాకాంక్షలు**

అమెరికా జాతీయ నిఘా విభాగం నూతన డైరెక్టర్‌గా నియమితులైన ప్రముఖ హిందూ అమెరికన్ తులసీ గబార్డ్.. ప్రధాని మోదీతో వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. భారత్-అమెరికా స్నేహబంధంపై వారిద్దరూ చర్చించారు. ఉగ్రవాదంపై పోరాటం, సైబర్ భద్రత వంటి అంశాల్లో ద్వైపాక్షిక నిఘా సహకారాన్ని పెంపొందించుకోవడంపై సమాలోచనలు జరిపారు. భారత్-అమెరికా మైత్రీబంధానికి గబార్డ్ బలమైన మద్దతుదారని మోదీ వ్యాఖ్యానించారు. నిఘా విభాగం డైరెక్టర్‌గా ఆమె నియామకానికి బుధవారమే ఆమోదముద్ర పడిన నేపథ్యంలో మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొద్ది రోజుల వ్యవధిలోనే కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదికతో పాటు ఇతర నివేదికల సమాచారాన్ని పరిశీలించిన మీదట అక్కడ రాజ్యాంగబద్ధ పాలనను కొనసాగించే పరిస్థితి లేదని అంచనాకు వచ్చామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతికి సంక్రమించిన అధికారాలతో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల్లో పేర్కొన్నట్లు వెల్లడించింది.

## ఫాంహౌస్‌లో కోడి పందేలు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి నోటీసులు

హైదరాబాద్ నగర శివారులోని మొయినాబాద్ మండలంలో ఒక ఫాంహౌస్‌లో కోడిపందేల నిర్వహణ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మాదాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అందించారు. కోడి పందేల నిర్వహణపై వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఈ ఫాంహౌస్‌ను భూపతిరాజు అనే వ్యక్తికి లీజుకు ఇచ్చామని ఎమ్మెల్సీ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని పోలీసులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో పోచారం శ్రీనివాస్ రెడ్డిని కూడా పోలీసులు నిందితుడిగా చేర్చారు.మొయినాబాద్ మండలం తొల్కట్ట ఫాంహౌస్‌లో మంగళవారం పోలీసులు నిర్వహించిన దాడుల్లో 64 మందిని అరెస్ట్ చేశారు. క్యాసినో, కోడిపందేల నిర్వహణ జరుగుతున్నట్లుగా సమాచారం అందడంతో పోలీసులు సోదాలు నిర్వహించారు.ఆర్గనైజర్లు భూపతిరాజు, శివకుమార్‌లను అరెస్ట్ చేశారు. సంఘటన స్థలంలో రూ.30 లక్షలు, 55 లగ్జరీ కార్లు, 86 పందెం కోళ్లు, బెట్టింగ్ కాయిన్లు, పేకాట కార్డులు, పందెం కోళ్ల కోసం ఉపయోగించే 46 కోడి కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన 64 మందిలో 51 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు, ఏడుగురు హైదరాబాద్ వాసులు ఉన్నారు.

## అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు.. భయపడాల్సిన పనిలేదు

ఏపీలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో దీని తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వైరస్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతిచెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం, అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ఏపీలో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. అటు కస్టమర్లు రాకపోవడంతో చికెన్ సెంటర్లు బోసి పోతున్నాయి. ఈ క్రమంలో తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదని ఆయన స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా, కొన్ని పత్రికలు భయాందోళనలు సృష్టిస్తున్నాయని, అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రం, శాస్త్రవేత్తలతో చర్చించామని చెప్పిన మంత్రి.. కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటర్ వరకే ఇది పరిమితం అవుతుందని చెప్పినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## విద్యార్థులతో పవన్ కల్యాణ్ సెల్ఫీ..

- మొదటి పేజి తరువాయి

సందర్శించా రు. అక్కడ పలువురు విద్యార్థులు, స్థానికులతో ఆయన సెల్ఫీ దిగారు. దీంతో వారు కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను జనసేన పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. కాగా, జనసేనాని ఉదయం తంజావూరులోని స్వామిమలై ఆలయంలో పూజలు చేశారు. ఆయన వెంట కుమారుడు అకీరానందన్ కూడా ఉన్నారు.

## 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- మొదటి పేజి తరువాయి

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 19న పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయిం చారు. సమావేశ నిర్వహణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, అనుబంధ విభాగాల ఏర్పాటు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

## భాజపాలో వేధింపులు భరించలేకపోతున్నా

- మొదటి పేజి తరువాయి

ఎంఐఎంతో తిరిగే వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. "పార్టీలోని కీలక నేతకు ఫోన్ చేసి ఇదే అడిగితే ఆ ఎన్నిక విషయం తనకు తెలియదని సమాధానమిచ్చారు. ఆ జవాబుతో నాపై దాగి ఉన్న కుట్ర కోణం బయటపడింది. నేను ఇప్పటి వరకు భారాస, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే యుద్ధం చేస్తూ వచ్చా. సొంత పార్టీలోనూ యుద్ధం కొనసాగించాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం. జిల్లా అధ్యక్షుడి ఎన్నిక అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడమనేది ప్రతి చోటా జరుగుతుంది. మరి ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చిందో సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి" అని డిమాండ్ చేశారు. "నా జీవితంలో ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరు అనుసరిస్తున్నట్లు బ్రోకరిజం నేర్చుకోలేదు. వారి వల్లనే ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో భాజపా ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు పార్టీలో ఉంటే ఎప్పటికీ భాజపా ప్రభుత్వం రాదు" అని వ్యాఖ్యానించారు.

## ఎంత డిమాండున్నా నిరంతర విద్యుత్ సరఫరా

- మొదటి పేజి తరువాయి

బోర్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని భట్టి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, నిరంతర సరఫరా అంశాలపై హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గురువారం రాత్రి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మీడియాకు ఆయన వివరించారు. "ఏటా 8 శాతం చొప్పున పెరిగితే 2030 నాటికి రోజువారీ విద్యుత్ డిమాండ్ సుమారు 24,215 మెగావాట్లకు చేరుతుంది. 2030 నుంచి 2035 వరకు ఏటా 5.6 శాతం చొప్పున డిమాండ్ పెరిగి 31,809 మెగావాట్లకు చేరుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ వచ్చే నిర్మాణాలతో, కొత్తగా రానున్న డేటా కేంద్రాలతో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో కొత్త జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాజస్థాన్‌లో 3,100 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ఒప్పందం చేసుకోబోతున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నాం. రాష్ట్రంలో ఓవర్‌లోడ్ ఉన్నచోట 29 సబ్‌స్టేషన్లు నిర్మించాం. డిస్కంలకు రాయితీ కింద గత ఏడాది కాలంలో రూ.18,615 కోట్లు చెల్లించాం. రామగుండంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని నిర్ణయించాం.

# ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆంగ్ల దినోత్సవం



సి కె న్యూస్ ఫిబ్రవరి 13 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
స్థానిక ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఘనంగా తెలంగాణ ఆంగ్లభాషా దినోత్సవం ప్రఖ్యాత భారతీయ కవియత్రి ,మహిళా సాధికారత కృషి వరు రాలు ,స్వాతంత్ర సమరయోధులు, భారత కవి కోకిల, దివంగత సరోజినీ నాయుడు జనన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాషా దినోత్సవాన్ని పాఠశాల ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు . ఆంగ్లభాషా ప్రాముఖ్యతను, అభ్యాసాన్ని ప్రోత్సహించడం ,విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందించడం ముఖ్య ఉద్దేశం కాబట్టి, విద్యార్థులకు సరోజినీ నాయుడు కు చెందిన ఆంగ్ల కవిత్వం, స్వాతంత్ర సమరంలో ఆమె పాత్ర , పట్ల ఆమె చేసిన రచనలపై విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం, పోస్టర్ డిజైన్ ,స్లోగన్ రైటింగ్ ,కవితల పోటీలు, ఆంగ్ల కథా రచన లాంటి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు .ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ సాహిత్యం, ఆంగ్ల భాషకు సరోజిని నాయుడు చేసిన అమూల్యమైన కృషికి నేడు జరుగుతున్న వేడుకలు ఆమె వారసత్వానికి మనం ఇచ్చే నివాళి.ఈ ఉత్సవం ఆంగ్ల భాష పట్ల విద్యార్థులు ఇష్టాన్ని పెంపొందించుకునేందుకు మంచి ప్రేరణ అన్నారు.ఈ పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో కిరణ్మయి రామకృష్ణ, ప్రసన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 13,
గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ భారం కాదు... భరోసా

- డ్రైవర్ల తో ప్రతిజ్ఞ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య.
- రోడ్డు భద్రత ఒక నినాదం కాదు.ఒక జీవన విధానం.
- మద్యం సేవించి వాహనాలు నడపొద్దు.
- డ్రైవర్లు సీటుబెల్టు తప్పని సరిగా ధరించాలి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 13,
అతివేగం ఎంతో ప్రమాదకర అవగాహన సదస్సులో డ్రైవర్లు, ఒనర్లలతో ప్రతిజ్ఞ చేయించారు. మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.. డ్రైవర్లు విధి నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు.మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. అనునిత్యం రోడ్ల పైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు.వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించు కోవాలని సూచించారు. డ్రైవర్లు,ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 13,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.
జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోల కు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.
జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ మరియు భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు గురువారం ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు మరియు ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు.
ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కో ఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగ రాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదవారికి ఒక వరం లాంటిది.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 13. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లోతుకుంట గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంక బుడ్డి శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య ఆధ్వర్యంలో.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తోటకూరి అంజయ్యకు 85 వేల రూపాయలు, మరియు తోటకూరి బిక్షపతికి 22,500 రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో అందజేసినారు.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదవారికి ఒక వరం లాంటిదని మాట్లాడినారు.

# మండల కేంద్రంలో ఘనంగా శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో 12వ వార్షికోత్సవ వేడుకలు.



- మండల పరిధిలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 13.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.
శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినారు.
మీడియాతో సాయి బంధువు భాస్కరా వాణి మాట్లాడుతూ. మత్స్యశాఖ కమిటీ మరియు,
పూజ గురువులు శ్రీశ్రీ అంబాల సాంబశివరావు ఆధ్వర్యంలో, పూజారి సుంకోజి ఆంజనేయులు లక్ష్మి సమక్షంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చాలామంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, వచ్చిన సాయిబాబా భక్తులకు అన్నదాన కార్యక్రమం అన్నదాతల సహకారంతో మత్స్యశాఖ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధ్యక్షులు సతీష్ మత్స్యశాఖ పెద్దలు బోళ్ళ రామచంద్రయ్య మరి కమిటీ సభ్యులు,సాయి సేవ సభ్యులు వాణి పృథ్వీరాజ్ లక్ష్మి దుర్గ మరియు వట్టిమర్తి గ్రామం నుండి సాయి సేవకులు పాల్గొన్నారు.

# స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌజన్యంతో పాలసీ బాధితునికి ఐదు లక్షల రూపాయలు చెక్కు అందజేత.

- ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండడం కుటుంబానికి ఒక భరోసా లాంటిది.
- ఏజెంట్ చెరుకు మహేష్ గౌడ్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 13.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన,గుండు ఆంజనేయులు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ లో, చెరుకు మహేష్ గౌడు ఏజెంట్ ద్వారా, పాలసీ తీసుకున్నారు..
గుండు ఆంజనేయులుకు హెల్త్ ప్రాబ్లం వలన పెరాలసిస్ వచ్చింది ఆయన కుటుంబానికి భరోసాగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు 5 లక్షల రూపాయలు చెక్కును గుండు ఆంజనేయులు నివాసముంటున్న చౌటుప్పల్ కు వెళ్లి



ఇన్సూరెన్స్ చెక్కును వనస్థలిపురం బ్రాంచ్ మేనేజర్ గంగిరెడ్డి సమక్షంలో బాధితునికి అందజేసినారు. గుండు ఆంజనేయులు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# ద్రోణం రాజు శ్రీవాత్సవ సేవా దృక్పథం తో కళ్లద్దాల పంపిణీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 13 : ద్రోణం రాజు శ్రీనివాస్ జయంతి సందర్భంగా, శ్రీనివాస్ తనయులు శ్రీవాత్సవ్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 40 మంది కంటి ఆపరేషన్లు చేయించుకోగా, కొంత మందికి కళ్లద్దాలను ఉచితంగా శ్రీవాత్సవ్ అందించారు. ఈ సందర్భంగా వాత్సవ్ మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు ఈ సంవత్సరంలో 6సార్లు శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి, పేదలను ఆదుకున్నారు. ఆ సేవలో భాగంగా కొంతమందికి కళ్ళద్దాలను అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు , తండ్రిగారు అడుగుజాడల్లోనే, వివేకానంద సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, ఉమాదేవి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

# మళ్లీ మొక్కల్ని తిన్న మేకలు



సికే న్యూస్ దంపేట
దమ్మపేట మండలం వడ్ల గూడెం గ్రామంలో దళిత రైతుల తోటలోని పాడు చేస్తున్న బుధవారం నాడు కూడా ప్రవేశించాయి బొల్లికొండ సాయి గిరిజనేతర రైతు దళిత రైతుల తోటకంచెను తొలగించడంతో మేకలు తోటలోకి ప్రవేశించాయి రా సూరి లక్ష్మి కి చెందిన మేకలు నాలుగు మొక్కలను ధ్వంసం చేశాయి గతంలో ఇదే రాసూరి లక్ష్మికి చెందిన మేకలు 30 మొక్కలను నాశనం చేశాయి అని దళిత రైతులు బాధపడ్డారు తమని కులం పేరుతో దూషించిన బొల్లి కొండ సాయిపై పోలీసులు కేసు నమోదు చేయటం లేదని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 13,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో మార్చి 8వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు.
1.యాక్సిడెంట్ కేసులు,2.సివిల్ కేసులు, 3.చీటింగ్ కేసులు, 4.చిట్ ఫన్డ్ కేసులు, 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు, 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు, 7.చిన్నచిన్న దొంగతనం కేసులు, 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
9. కుటుంబ తగాదాలు ,10. బ్యాంకు లావాదేవీల కేసులు, 11. టెలిఫోన్ బకాయిల కేసులు ,12. కొట్టుకున్న కేసులు , 13. సైబర్ క్రైమ్ కేసులు
14. చిట్ ఫండ్ కేసులు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి..

- పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలి..
- ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి.
- వైద్యధికారులకు సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 13,** రాబోయే వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అద్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు , సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడ దెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణిసుల ను 12 వారలా లోపు ఎం.సి. హెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలనీ, ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాధమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి మరియు సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత , సీహెచ్ . ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ. ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య , ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మోహి ఉద్దిన్ పాల్గొనారు.

# ప్రారంభమైన మినీ సమ్మక్క-సారలమ్మ జాతర



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 13,** టేకులపల్లి మండలం బోడు గ్రామంలో మహావైభవంగా మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. ఆదివాసీ పూజా క్రతువులు, వడ్డెలు, కత్తి రాము, ఇర్ప రామలక్ష్మి, పెనక భాస్కర్, గణిక సంధ్యన, పూజారులతో ఆదివాసి గిరిజన ఆచార సంప్రదాయాల ప్రకారం.. పుట్ట మన్ను డప్పు మేళాలతో గద్దెల వద్దకు చేర్చి బుధవారం పూజలు నిర్వహించారు. సాయంత్రం సారలమ్మ తల్లిని మేళాల చప్పుడులతో గద్దెపైకి చేరుకుంది. గురువారం తెల్లవారుజామున సమ్మక్క గద్దెపైకి తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదానం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు వన దేవతల దర్శనం అనంతరం.. శనివారం తల్లుల వన ప్రవేశం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. జాతర కోసం టేకులపల్లి మండలం బోడు గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు గ్రామ పెద్దలు, దొర, పటేల్, యువకులు, పిల్లలు, భక్తులు, పూజార్లు, పాల్గొన్నారు. పరిసర గ్రామాలైన పాతలగడ్డ, మురుట్ల, రామచంద్ర పేట, కొప్పురాయి, ఒడ్డుగూడెం, లక్య తండా, ఎర్రాయి గూడెం తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 16న టియుసిఐ జిల్లా మహాసభకోసం విస్తృత ప్రచారం.

- సివిల్ సప్లై హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి,
- సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి
- టియుసిఐ




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 13,** ఇల్లందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు, సింగరేణి, జిసిసి, కార్మికుల మస్టర్ అడ్డాల వద్ద మహాసభ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు, పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణను చేసి నాలుగు లేబర్ కోడ్స్ కు రూల్స్ పార్లమెంట్లో ఆమోదం పొందబోతోంది, ఆమోదం పొందితే, 8గంటల పని ఉండదు .సమ్మె హక్కు ఉండదు అసలే కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు,
ఆమేరకు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్య పెలం మీదనుండి పొయ్యిలోకి జారినట్టు ఉంటదన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల జీతాలు పెంచేందుకు, ఎందుకు జాప్యం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ జీతాల పెంపుతో ఈ రాష్ట్ర బడ్జెట్ కాంట్రాక్ట్, కార్మికులకు అవసరం లేదన్నారు వెంటనే జీతాల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రచారంలో పి ఎస్ సి డబ్ల్యూ యు ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, టియుసిఐ ఇల్లందు ఏరియా నాయకులు, బోళ్ల సీతారాములు బొల్లి రవి గట్టు ఎలేందర్, మోటం,సంపత్ సందీప్ వారా శ్యామ్, పవన్ కళ్యాణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం పై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది.




- ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి.
- ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే.
- సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం.
- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధం.
- సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంకోసం నాంది కావాలి.
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 13,** పాల్వంచ: రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి బాంకెట్ హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారుని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టీ సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయ పెడుతున్నారుని విమర్శించారు. మావోయిస్టులును మార్చ్ వరకు లేకుండా చేస్తాం అని అమిత్ షా ప్రకటన వెనక ఆంతర్యం ఏంటి అని, ప్రశ్నించే గొంతుకుల ను నలిపివేయటమే బిజెపి ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని, శతవసంతాల వేడుకలతో పార్టీ ప్రజా సంఘాలను మరింత బలోపితం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, , సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, బంధం నాగయ్య, గుగులోత్ రామ్ చందర్, డి సుధాకర్, జి రామకృష్ణ, సతీష్, బుర్ర కేశవరావు, నారాయణ, ఎండి యూసుఫ్, ధర్మ, గోగ్గిల కృష్ణ, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులులి తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం..

- "భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం"
- "వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం."

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్."** మినీ మేడారం సందర్భంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిపారుదల మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క...తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు..
తాడ్వాయి మండలం లోని మినీ మేడారం సందర్భంగా వన దేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క
అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాటు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్ మరియు క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని ఎప్పటికప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారు ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క అన్నారు ..
ఈ కార్యక్రమంలో మంత్రి గారి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు
పూజారులు,అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు...



# ఎమ్మెల్సీగా శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 13.** ఉపాధ్యాయులారా ఒక్కసారి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ పిలుపు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి అయిన శ్రీ పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వలిగొండ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ గారు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పని విభజన కార్యక్రమంలో పాల్గొని వారు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో కేంద్ర బడ్జెట్లో ముఖ్యంగా ఉపాధ్యాయ మిత్రులకు వారు చెల్లించే ఇన్కమ్ టాక్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల వరకు ట్యాక్స్ చెల్లించ కుండా వెసులుబాటు ఇవ్వడం చాలా మంచి పరిణామం అని, ఈ వెసులుబాటు ముఖ్యంగా ఉపాధ్యాయులకు చాలా ఉపయోగపడుతుందని వారు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇంకా ఉపాధ్యాయులకు అనేక సమస్యలు ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు కావున రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి తమ సమస్యలు పరిష్కారం చేయించుకోవాల్సిందిగా ఉపాధ్యాయ మిత్రులకు అందరికీ నమస్కరించి తెలియజేయడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గంగ దారి యాదయ్యకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లింగరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చెక్కు ఇవ్వడం జరిగింది. మీడియాతో మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఒక వరం లాంటిదని మాట్లాడినారు,
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పాలెం వాగు ఈ ఈ కి వినతిపత్రం..

- "సాగు నీళ్ళు ఇవ్వాలని కోరిన.."
- "ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.."
- "కచ్చులపు చందర్ రావుది ప్రభుత్వ హత్య.."



**"వెంకటాపురం మండల సీకే న్యూస్ ప్రతినిధి ముల్తాని."** బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగు నీళ్ళు సకాలంలో రావడం లేదని గురువారం నర్సింహా మూర్తి పాలెం వాగు ప్రాజెక్ట్ ఈ ఈ జగదీష్ కు వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం లో వినతిపత్రం అందజేశారు. పాలెం వాగు ప్రాజెక్ట్ నీళ్ళు రాక మొక్కజొన్న పంట ఎండి పోయి అప్పుల భారం తట్టుకోలేక కచ్చులపు చందర్ రావు అనే ఆదివాసీ రైతు ఆత్మ హత్య చేసుకున్నాడని ఈ ఈ కి తెలిపారు. మూడేళ్లుగా సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ప్రధాన కాలువ కు ఉన్న తూములకు గేట్లు లేక నీరు మొత్తం వృధా అవుతోందని, తక్షణమే గేట్లు పెట్టాలన్నారు.ముప్పై ఎకరాల విస్తీర్ణం ఉన్న చిరుతపల్లి చెరువు కు ప్రధాన కాలువ నుండి తూము లేక పోవడం కారణంగా చెరువు లోకి నీళ్ళు రావడం లేదని తెలియజేసారు. చెరువు కు నీళ్ళు వచ్చే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరినారు. దిగువ భాగాన ఉన్న బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించాలని అన్నారు. కాలువ పైన ఎటువంటి పర్యవేక్షణ లేక పోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలువ కు అడ్డు కట్టల వేయడం తో కిందికి నీళ్ళు రాక పొవడం పైన అసహనం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం ప్రతియేటా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. మొక్క జొన్న పంట ఎండి పోయినందుకు చనిపోయిన చందర్ రావు ఆత్మ హత్య కు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ ఈ జగదీష్ ని డిమాండ్ చేశారు. చనిపోయిన చందర్ రావు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. పిల్ల కాలువల పూడిక తీయమని నర్సింహా మూర్తి కోరగా అది తమ బాధ్యత కాదని, ఎంపిడి ఓ చేత ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పూడిక తీపించు కోవాలని ఈ ఈ జగదీష్ సూచించారు. సత్వరమే బర్లగూడెం గ్రామపంచాయతి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందేలా చూస్తానని ఈ ఈ జగదీష్ హామీ ఇచ్చారు.రైతులు ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

## చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ఇది కేవలం నలత వల్ల ఫోన్ లిఫ్ట్ చేయలేదా? లేక కలత చెందారా? అన్నది జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ తో మాట్లాడేందుకు నాదెండ్ల మనోహర్ చేత ప్రయత్నించినప్పటికీ అది కూడా సాధ్యపడలేదు. నాదెండ్ల మనోహర్ ఫోన్ కు కూడా ఆయన స్పందించలేదు. ఏదో తేడా కొట్టినట్లుందని, ఏపీ రాజకీయాల్లో ఏదో కాలిన కమురు వాసన వస్తుందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఏకబిగిన తమిళనాడు, కేరళలో పర్యటించడం అంటే మామూలు విషయం కాదు. అన్ని దేవాలయాలకు వెళ్లాలంటే కేవలం విమానాల నుంచి మాత్రమే కాకుండా కొన్ని కిలోమీటర్లు రహదారిపైన కూడా పర్యటించాల్సి ఉంది. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, ఆనంద్ సాయిలు మాత్రమే ఉన్నారు. మరొక వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కల్యాణ్ ప్రధాన కారణం. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కు మంచి ప్రయారిటీ ఇస్తున్నారు. అయితే కొన్ని విషయాల్లో పవన్ కు చికాకు తెప్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. షాడో సీఎంలుగా తయారయి కొన్ని ఫైళ్లను కొందరు నడిపించడాన్ని పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల మంత్రుల విషయంలో జోక్యం చేసుకోవడమే కాకుండా అధికారులు కూడా కొందరి మాటే వినడం, జనసేన నేతలను పట్టించుకోకపోవడం కూడా ఆయన కలత చెందడానికి కారణంగా తెలుస్తుంది. అందువల్లనే ఆయన జర్క్ ఇవ్వడానకే పవన్ కల్యాణ్ ఈ రకమైన వైఖరిని అవలంబిస్తున్నారా? లేక నిజంగానే సనాతన ధర్మయాత్రలో ఉన్నప్పుడు ఎవరితో మాట్లాడుకూడదని భావించారా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న వార్తలు మాత్రం జోరుగా వస్తున్నాయి.

## ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్ సమావేశం...

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇరవై మూడో తేదీన పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఇరవై నాలుగో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని పవన్ సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా జరిగే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్.. అనారోగ్యంతో ఇటీవలి కాలంలో అధికార కార్యక్రమాల్లో లేరు. ఆయన నాలుగు రోజుల పాటు పుణ్యక్షేత్రాల పర్యటనకు కేరళ, తమిళనాడు వెళ్లారు. అక్కడి పర్యటన పూర్తయిన తర్వాత స్పాండిలైటిస్ కు కేరళ వైద్యం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అక్కడి వైద్యం గురించి ఆరా తీశారు. ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ పంథా కాస్త భిన్నంగా మారుతోందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున చేరేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ కూటమిలో ఏకాభిప్రాయం రావడం లేదు. వైసీపీని బలహీనం చేసేందుకు నేతల్ని చేర్చుకున్నా.. వారిలో చాలా మంది కేసుల భయంతో వస్తారని.. కేసుల మాఫీ కోసం వస్తారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీల క్యాడర్ కూడా వైసీపీ హయాంలో హంగామా చేసిన వారిని చేర్చుకోవద్దని సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారు. చేరికల అంశంపైనా ఎమ్మెల్యేలు , ఎంపీలతో పవన్ మాట్లాడే అవకాశం ఉంది. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర కూడా అధికార పక్షమే పోషించాల్సి ఉంది. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే విషయంలో మాత్రం ఏమరుపాటుగా ఉండాల్సిన అవసరం లేదన్న సంకేతాలను పవన్ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం లేదు. అయినప్పటికీ సభను మూడు వారాలకుపైగా నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకుజగన్తో పాటు ఎమ్మెల్యేలు రాకపోతే.. కనీసం లీవ్ లెటర్ పంపక పోతే అనర్హతా వేటు వేసే అంశాన్ని స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ పరిశీలించే అవకాశం ఉంది. దీనిపై పార్టీ స్టాండ్ కూడా పవన్ అడిగి తెలుసుకునే అవకాశం ఉంది.ఎమ్మెల్యేల పనితీరుపైనా పవన్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, నిధుల సమస్యలు, కూటమి పార్టీలతో సమన్వయం వంటి అంశాలపై విపులంగా పార్టీ నేతలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

# బెజవాడ మెట్రో అడుగులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబందించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్-1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాఅల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే



సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది. 12.5 కిలో మీటర్లు ఉండే రెండో కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద స్టార్ట్ అయ్యి బందరు రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, కన్నూర్, పోరంకి మీదుగా విక్టోరియా మ్యూజియం, ఇందిరా గాంధీ స్టేడియం, కృష్ణానగర్, తదితర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తూ పెనమలూరు వరకు కొనసాగనుంది.ముందు ప్రభుత్వం నాలుగు కారిడార్ లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నా.. ప్రస్తుతం రెండు కారిడార్ల పైనే దృష్టి పెట్టింది. విజయవాడలోని పీఎన్ బీఎస్ లో రెండు కారిడార్లు అనుసంధానం అయ్యేలా చేసేందుకు సిద్దం చేసిన ప్రతిపాదనల ప్రకారం అధికారులు భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...

మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్పు.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట..

గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గుంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్కలకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది. 30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల ద

రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి ముమ్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

# మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్... జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.వర్క కల్చర్‌లోకి మహిళలను భారీగా తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున వర్క్‌ఫ్ర హోమ్ కల్చర్ డెవలప్ చేయడానికి చర్యలు చేపట్టబోతున్నట్టు పేర్కొన్నారు. కరోనా తర్వాత పని విధానంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. పనితనాన్ని సులభంగా తెలియజేసేందుకు అవసరైన సాంకేతికత కూడా అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. వర్క్ ఫ్రమ్‌హోంకు ప్రాధాన్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌లు వంటి భావనలు విస్తృతమవుతున్నాయని తెలిపారు. అవి వ్యాపారాలను, ఉద్యోగాలను సులభతరం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సౌలభ్యం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి పెద్ద ఎత్తున్న తమ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రిమోట్ వర్కింగ్, కో- వర్కింగ్ స్పేస్, ఎక్కడి నుంచి అయినా వర్క్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి కంపెనీలకు, ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు మంచి ఫలితాలు అందజేస్తాయని ఆయన తెలిపారు. మెరుగైన పని చేయడంతో పాటు వర్క్ లో మంచి ఔట్ పుట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.. కాబట్టి వర్క్ ఫ్ర హోమ్ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యం అత్యవసర సర్వీసులైన రెవెన్యూ , పోలీసు, హాస్పిటల్, టీచర్లు విభాగాలు తప్పించి మిగిలిన విభాగాల్లో ఆఫీసుకు వచ్చే అవసరం ఉండదు. ఇలాంటి ఉద్యోగాలకు ఇంటి నుంచే పని కల్పించే యోచనలో ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. మహిళలు ఆఫీస్ లో ఉద్యోగం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో అలసిపోతున్నారు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయడానికి వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ కరెక్ట్ గా ఉంటుందని సీఎం అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఉద్యోగుల పాలిట ఇది అర్థవంతమైన మార్పుకు ఇది శ్రీకారం చుట్టబోతుందని సీఎం తెలిపారు. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ఒక గేమ్ ఛేంజింగ్ పాలసీ అని చెప్పారు. ఏపీలో ప్రతి నగరం, పట్టణం, మండలంలో సాఫ్ట్ వేర్ ఆఫీసులు పెట్టడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం చేయడం ల్ల మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక


# ఏమౌతోంది... ఈ మనుషలకు...

ఈ భూమ్మీద అత్యంత క్రూరమైన జంతువుగా మారగలిగేది ఒక్క మనిషి మాత్రమే. రెండు కాళ్లతో పుట్టి నాలుగు కాళ్ల జంతువుగా మారేది మనిషి ఒపాతికేళ్ల కుర్రాడి నుంచి యాభై ఏళ్ల బామ్మదాకా అందరిలో విలనిజం వెర్రితలలు వేస్తోంది నేరాలకు కారణం ఏంటని.. దాని మూలాలను వెతుకుతూ వెళ్తే కనిపిస్తున్న అడ్రస్ 'ఇల్లు'. నానమ్మ కళ్లలో ఆనందం కోసం చెల్లెలి భర్తనే చంపేశారు. వయసుమళ్లిన తరువాత శాంతంగా, ప్రశాంతంగా ఉండాల్సిన నాయనమ్మే.. మనవళ్లకు పగను నూరిపోయడం వల్ల జరిగింది కాదా ఆ ఘోరం..! వంద మంది అమ్మాయిలను అనుభవించడమే లక్ష్యమట. ఆ టార్గెట్ మరిచిపోకుండా ఉండేందుకు ఏకంగా పచ్చబొట్టు పొడిపించుకున్నాడు ఛాతి మీద. హత్య చేయడానికి, అత్యాచారం చేయడానికి, కన్నవాళ్లనే చిదిమేయడానికి, కట్టుకున్నవాళ్లనే అంతమొందించడానికి.. వీటన్నింటికీ కారణాలున్నాయ్. మనిషి మృగంగా ఎప్పుడు, ఎందుకు మారతాడనడానికి కొన్ని లెక్కలున్నాయి.ఆస్తి ఇవ్వలేదని తాతను పొడిచాడు. ఒక్కసారి కాదు 73 సార్లు పొడుస్తూనే ఉన్నాడు కసిగా. తల్లి అని కూడా చూడకుండా అడ్డొచ్చిన ఆమెపైనా కత్తితో పొడిచేశాడు. మనిషిలో మానవత్వం మాయమవుతోందని చెప్పడానికి ఇదే అతిపెద్ద నిదర్శనం. అసలు.. మానవత్వం మానవత్వం అని గొంతుచించుకుంటూ అరుచుకుంటూ వెళ్తున్నాం గానీ.. కనీసం పశుత్వం అయినా మనిషిలో ఉందా అనేదే అనుమానం. భార్యను ముక్కలుముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించి, ఎముకలు పొడి చేసి, చెరువులో పడేశాడట. మనసులో ఎంత పశుత్వం ఉంటే అంత పనిచేయగలడు. మానిప్యులేటర్స్ అనే పదాన్ని ఈమధ్య క్రైమ్‌లో కూడా వాడుతున్నారు. సైకాలజిస్టులు క్యాటగరైజ్ చేసిన సైకో మెంటాలిటీస్.. ఈ మానిప్యులేటర్స్. ఎలా ఉంటారంటే వీళ్లు. మాటలతోనే మత్తుజల్లుతుంటారు.ఎదుటివారిని నమ్మించగలిగినప్పుడే మోసం చేయొచ్చు. అత్యంత దారుణాలు జరిగేది కూడా నమ్మిన వాళ్ల దగ్గరే. ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఓ అమ్మాయిని.. తనపై నమ్మకం పెరిగేంతగా నటించాడు ఓ యువకుడు. ఇంట్లో ఫంక్షన్ ఉందని చెప్పి, ఆ అమ్మాయిని రప్పించాడు. ఇంట్లో ఫంక్షన్ జరగడం లేదని తెలిసినా సరే.. అక్కడే తన కాలేజ్‌లో చదువుతున్న మరో యువకుడిని చూసి ఏం కాదులే అని నమ్మిందా అభాగ్యురాలు. ఆ నమ్మకమే, అలా నమ్మడం వల్లే ఆ తరువాత నరకం చూసింది. పిలిచిన వ్యక్తి ప్లస్ ఆ తోటి విద్యార్థి.. ఇద్దరూ బయట కాపలాగా ఉంటే.. మూడో వ్యక్తి వచ్చి అత్యాచారం చేశాడు. పైగా ఆ అరుపులు బయటకు వినించకుండా సౌండ్ బాక్సులు పెట్టారట. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో జరిగిందీ దారుణం.ఆడపిల్లల జీవితాలతో మస్తాన్ సాయి ఆడుకుంటూపోయాడని చెబుతున్నారు మానసిక వైద్యులు. ప్రభాకర్ అనే సైకోమెంటాలిటీ ఉన్నవాడిని ఈ మధ్యే చూశాం. వంద మంది అమ్మాయిలే టార్గెట్ అట. ఎంత మానిప్యులేటర్ కాకపోతే.. అంతమందిని లక్ష్యంగా పెట్టుకుంటాడు. మాటలు, మంచితనాన్ని అడ్డుపెట్టి ఎంతమంది అమ్మాయిలను నమ్మించి మోసం చేసి ఉంటాడు. మీర్‌పేటలో భార్యను కిరాతకంగా చంపిన గురుమూర్తినే చూడండి. ఆ చుట్టుపక్కల ఎవరిని అడిగినా సరే.. 'అరె.. అతను చాలా మంచివాడే, ఇలా ఎలా చేశాడు, అసలు అంత దారుణమైన పని చేస్తాడని ఊహించనే లేదు' అనే చెప్పారంతా. హీ ఈజ్ ఆల్సో ఏ వెరీ గుడ్ మానిప్యులేటర్.ఇదనే కాదు.. చిన్న పిల్లలపై, మైనర్లపై అఘాయిత్యాలు చేసేది అలా నమ్మించే వాళ్లే. అన్న కదా, అక్కా అని పిలిచాడు కదా, బాబాయ్, పెదనాన్న, తాతే కదా అని నమ్మకంతో వెళ్లినందుకు ఎంతమంది ఆడపిల్లలు బలైపోతున్నారో. ఆ పశుప్రవృత్తికి కారణం.. 'విషయం బయటకు తెలిస్తే తమ పరువే పోతుందని స్వయంగా తల్లిదండ్రులే భయపడడం'. కామాంధుల బలం కూడా అదే. బయటకు చెప్పుకోలేరు అనే అస్త్రాన్ని ప్రయోగించి.. అయినవాళ్లనే, వావివరసలు మరిచి ప్రవర్తిస్తుంటారు. కొన్ని గణాంకాలు కూడా ఉన్నాయ్. ఎన్సీఆర్బీ–2016 రిపోర్ట్ ప్రకారం మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార కేసుల్లో.. 94 శాతం దోషులు ఆ కుటుంబానికి బాగా తెలిసిన వాళ్లు, దగ్గర వాళ్లే. ఆ దోషులలో 29 శాతం మంది ఇరుగుపొరుగు వాళు ్లు, 27 శాతం పెళ్లి చేసుకుంటామని హామీ ఇచ్చిన వాళ్లు, 6 శాతం బంధువులు, మిగతా 30 శాతం ఆ కుటుంబానికి చాలా దగ్గరగా ఉండేవాళ్లు. సో, ఒక్కోసారి నమ్మకమే ప్రమాదకరం. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఇద్దరు పసిపిల్లలను కొట్టిన తీరు చూసి.. వైద్యం చేసిన డాక్టర్లే కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతలా కొట్టడానికి మనసెలా వచ్చిందని. పిల్లల్ని అలా కొట్టడానికి కారణం ఏంటో తెలుసా. వివాహేతర సంబంధం. తన వ్యవహారానికి పిల్లలు అడ్డొస్తున్నారని ఫోన్ ఛార్జర్ వైర్‌తో కొడుతుంటే.. చర్మం చిరిగిపోయి, రక్తం బయటకు చిమ్మింది. అక్కడితో ఆగలేదు. ఆ గాయాలపై కారం పూశారట. 9 ఏళ్ల బాలుడు అనుభవించిన టార్చర్ వింటే ఎవరికైనా కన్నీళ్లొస్తాయ్. ఆ బాలుడి చెల్లెలు.. వయసు ఐదేళ్లుంటాయి.. ఆ చిన్నారిని కూడా వాతలు తేలేలా కొట్టాడు. ఆ అడ్డమైన సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారన్న కోపంతో చేసిన దుర్మార్గం ఇది.జాతివైరాన్ని మరిచిన జంతువులు' అని ఒక్కోసారి కొన్ని వీడియోలు చూస్తుంటాం. లేడిపిల్ల దగ్గరకు వచ్చినా సరే పులి ఏమీ చేయకుండా దాన్ని నాకుతూ ఉంటుంది ఆప్యాయంగా. అలాంటిది కడుపున పుట్టిన వారినే దయా దాక్షిణ్యాలు లేకుండా ప్రవర్తిస్తున్న తల్లిదండ్రులున్నారు. 14 ఏళ్ల కొడుకుపై పిడిగుద్దులు కురిపించాడో తండ్రి. ఛాతిపై తట్టుకోలేనంత తీవ్రతతో పిడికిలి బిగించి మరీ బాదాడు. అంత దెబ్బ తగిలితే పిల్లాడు ఉంటాడా. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇంత దారుణంగా ప్రవర్తించడానికి కారణం.. తన కొడుకు రాత్రి 8 అయినా ఇంటికి రాకపోవడం. 'నాన్నా స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ జరిగింది.. కాస్త ఆలస్యం అయింది' అని చెబుతున్నా వినకుండా కొట్టడంతో తొమ్మిదో తరగతి చదివే ఆ బాలుడు అక్కడికక్కడే చనిపోయాడు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిందిది.

తెలంగాణనే చూద్దాం. ఒక్క ఏడాదిలోనే కుటుంబ కలహాలతో 229 హత్యలు జరిగాయి. వివాహేతర సంబంధాల కారణంగా 102 హత్యలు, చిన్నచిన్న గొడవల కారణంగా 82, ఆర్థిక వివాదాలతో 53 హత్యలు జరిగాయి. గతేడాది మహిళలపై జరిగిన నేరాలే.. 19వేల 922. వీటిలో సగం వరకట్న వేధింపులే. ఇక అత్యాచార కేసులలో 99.2 శాతం నిందితులు బాధితులకు తెలిసినవారే చేశారంటున్నారు తెలంగాణ పోలీసులు.ఓవైపు.. కఠిన శిక్షలు ఉన్నా, మరణశిక్షలు విధిస్తున్నా సరే.. ఈ అత్యాచారాలు మాత్రం ఆగడం లేదు. 2012లో నిర్భయ ఘటన జరిగాక.. అత్యాచారాలకు అత్యధికంగా మరణశిక్ష కూడా విధించొచ్చు అంటూ చట్టంలో మార్పులు చేశారు. ఈ శిక్షతో నేరస్తులు భయపడిపోతారని అనుకున్నారంతా. కానీ జరిగిందేమిటో తెలుసా. 2015లో 34వేల 651 అత్యాచార కేసులు, 2016లో 38వేల 947 అత్యాచార కేసులు రిజిస్టర్ అయ్యాయి. 2012లో.. అంటే నిర్భయ ఘటన జరిగిన ఏడాదిలో.. 24వేల 923 సంఘటనలే జరిగాయి. అంటే.. ఉరిశిక్ష పడుతుందన్న భయం కూడా లేదని తేలిపోయింది. పైగా ఇలా అత్యాచార బాధితుల్లో ఎక్కువగా పిల్లలే ఉన్నారు. పోక్సో లాంటి పవర్‌ఫుల్ చట్టం ఉన్నప్పటికీ.. కేవలం 3 శాతం కేసులలో మాత్రమే నేరాలుగా నిరూపించగలిగారు. ఔఅఖీః రిపోర్ట్ ప్రకారం.. 2016లో పిల్లలపై అత్యాచారాలకు సంబంధించి 64వేల 138 కేసులు పోక్సో చట్టం కింద నమోదైతే.. కేవలం 3 శాతం కేసులనే నిరూపించగలిగారు. నేరమే నిరూపించలేకపోయినప్పుడు ఎవరిని ఉరి తీస్తారు?వీటన్నింటికీ కారణం ఏంటని అడిగితే.. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవడమే అనే సమాధానమే ప్రధానంగా వినిపిస్తోంది. పిల్లల్ని పెంచే పద్ధతిలోనే ఏదో లోపం జరుగుతోంది. అటుపైన ప్రతి ఇంట్లోకి వేగంగా దూసుకొచ్చిన ఇంటర్నెట్. ఏ నేరం ఎలా చేయాలో, ఎలా చేస్తే తప్పించుకోవచ్చో చెప్పే సినిమాలు సెల్‌ఫోన్ నిండా ఉన్నప్పుడు.. టెస్టోస్టెరాన్ స్థాయిని పెంచే ఘాటైన వీడియోలు కళ్లముందే కదలాడుతున్నప్పుడు.. ఇక నేరాలు జరక్కుండా ఉంటాయా? అయినా లోపం.. ఇంటర్నెట్‌తో, రెచ్చగొట్టే వీడియోలది మాత్రమే కాదు. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న తీరులోనే లోపం ఉంది. యూరప్‌లోని కొన్ని దేశాల్లో జైళ్లనే ఎత్తేశారు. కారణం.. అక్కడ నేరాలు జరక్కపోవడమే. అంటే ఏంటీ అర్థం. మనిషి సంతృప్తిగా జీవించినప్పుడు, ఆ మనిషి సంతృప్తికరంగా జీవించేలా ప్రభుత్వాలు సమాజాన్ని నిర్మించినప్పుడు మాత్రమే నేరాల కట్టడి సాధ్యం. ఉరివేయాలి, మెడలు కోయాలి, బహిరంగంగా తగలబెట్టాలి.. ఇలాంటి శిక్షలు సైతం మనిషిని మార్చలేవు. సో, సమాజం మారాలంటే.. అటు ప్రభుత్వాలు కూడా జీడీపీ ఆధారంగా కాకుండా హ్యాపీనెస్ ఇండెక్స్ కొలమానంగా పాలించాలంటున్నారు విశ్లేషకులు. మరి.. అలాంటి రోజులు ఎప్పుడొస్తాయో, ఎప్పుడు చూస్తామో..!

## మన శరీరంలో మనకు తెలియని కొత్త అవయవాలు..

# ఇంటర్ స్టిటియమ్, మిసెంటరీ




మన శరీరంలో కళ్లు, ముక్కు, నోరు, గుండె, కాలేయం, కిడ్నీలు.. ఇలా ఎన్నో అవయవాలు ఉన్నాయని మనకు తెలుసు. కానీ ఇప్పటివరకు మనం గుర్తించని, గమనించినా అవయవంగా పరిగణించని కొత్త అవయవాలూ ఉన్నాయని మీకు తెలుసా? ఇటీవల శాస్త్రవేత్తలు అలాంటి రెండు అవయవాలను గుర్తించారు. జీర్ణవ్యవస్థలో భాగంగా ఉండే మిసెంటరీ (%వీవంవత్‌వతీఎ%) ఒక స్వతంత్ర అవయవమని ఐర్లాండ్ కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లిమరిక్ శాస్త్రవేత్త కెల్విన్ కొఫె జనవరి నెలలో ప్రకటించగా.. తాజాగా ఇంటర్ స్టిటియంగా పిలుస్తున్న ఓ అవయవ వ్యవస్థను అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీ లాంగాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ కు చెందిన శాస్త్రవేత్తలు గుర్తించారు. కొత్తగా గుర్తించిన ఈ అవయవం ఎక్కడో ఓ మూలన ఉండేదికాదు.. శరీరమంతటా విస్తరించి ఉండేది కావడం గమనార్హం. మరి వైద్యారోగ్య సాంకేతికత ఇంతగా అభివృద్ధి చెందిన దశలోనూ మనలో మనకు తెలియని అవయవాలు వుండడం చిత్రం కదా.. మరి ఈ అవయవాల గురించి తెలుసుకుందాం...

ఎప్పుడో గుర్తించినా అవయవంగా పరిగణించని మిసెంటరీ మన జీర్ణ వ్యవస్థలో చిన్న పేగులకు అనుసంధానంగా ఉండే భాగం మిసెంటరీ. ఈ భాగాన్ని కొన్ని వందల ఏళ్ల కిందే గుర్తించినా.. దానిని ప్రత్యేక అవయవంగా గుర్తించలేదు. చిన్నపేగులు, పెద్దపేగులను, పొట్టలోని ముందు భాగాన్ని అనుసంధానిస్తూ ఉండే ఈ అవయవం జీర్ణ వ్యవస్థను ఆవరించి ఉంటుంది. దీనిపై దాదాపు ఆరేళ్లపాటు పరిశోధన చేసిన పరిశోధకుడు కెల్విన్ కొఫె.. మిసెంటరీ స్వతంత్రంగా పనిచేసే వేరే అవయవంగా పలు ఆధారాలను గుర్తించారు. తన పరిశోధన వివరాలతో 'ది లాన్సెట్' మెడికల్ జర్నల్ లో వ్యాసం కూడా రాశారు.

**కడుపు, జీర్ణ వ్యవస్థ పనితీరు, వ్యాధులపై ప్రభావం**

సాధారణంగా మనం ఏదైనా వ్యాధితో బాధపడుతుంటే.. సంబంధిత అవయవం పనితీరు దెబ్బతినడంగానీ, ఏదైనా వ్యాధికి లోనవడం గానీ జరుగుతుంది. జీర్ణ వ్యవస్థలో మిసెంటరీని కొత్త అవయవంగా గుర్తించడం, దాని పనితీరు కొంత విభిన్నంగా ఉన్నట్టు తెలుస్తుండటం నేపథ్యంలో.. జీర్ణ వ్యవస్థ పనితీరు, పొట్టకు సంబంధించిన వ్యాధులపై ప్రస్తుతం ఉన్న అవగాహన మారిపోయే అవకాశముందని కెల్విన్ కొఫె చెబుతున్నారు. మిసెంటరీ చేసే పనిమీద ఇంకా పూర్తి స్పష్టత రాలేదని.. మరికొంత పరిశోధన చేయాల్సి ఉందని అంటున్నారు. మిసెంటరీ అంతర్గత నిర్మాణాన్ని పూర్తిగా పరిశీలించామని తెలిపారు.

**విభిన్న అవయవం ఇంటర్ స్టిటియం**

వైద్య శాస్త్రంలో పెను మార్పులకు కారణమయ్యే అవకాశమున్న అవయవం 'ఇంటర్ స్టిటియం'. ఇది శరీర కణజాలాలు, అవయవాల మధ్య వివిధ రకాలైన ద్రవ పదార్థాలతో నిండి.. వాటిని రవాణా చేసేందుకు వీలుగా, పూర్తిగా అనుసంధానమై ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. శరీరంలో చర్మం కింద, జీర్ణవ్యవస్థలో, ఊపిరితిత్తులు, మూత్రపిండ వ్యవస్థలలో, కండరాల చుట్టూరా ఈ ఇంటర్ స్టిటియమ్ అవయవ వ్యవస్థ ఉంటుందని పరిశోధనకు నేతృత్వం వహించిన పథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నీల్ థైస్ వెల్లడించారు. దీనికి సంబంధించి సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ లో పరిశోధనా వ్యాసాన్ని ప్రచురించారు.

**కణజాలాల మధ్య హైవేలుగా..**

సాధారణంగా కణజాలాల మధ్య ఉండే ఖాళీల్లో కొల్లాజెన్ ప్లాస్మా స్థితి (అంటే ద్రవ స్థితి, ఘన స్థితులకు మధ్యలో ఉండే స్థితి)లో ఉంటుందని శాస్త్రవేత్తలు ఇప్పటివరకు భావించేవారు. కానీ ఆ ఖాళీలు ప్లాస్మా వంటి స్థితి కాకుండా పూర్తిగా ద్రవాలు ప్రవహించే హైవేల వంటి నిర్మాణాలని తాజాగా గుర్తించారు. శరీరంలో కీలకమైన పలు రకాల ప్రొటీన్లు, ఇతర రసాయన పదార్థాలు ఈ ఇంటర్ స్టిటియమ్ ద్వారా ప్రవహిస్తున్నాయని నిర్ధారించారు. ఈ నిర్మాణాలు సాధారణ మైక్రోస్కోపిక్ స్లైడ్ లపై కనిపించకపోవడంతో ఇంతకాలం గుర్తించలేకపోయారని డాక్టర్ నీల్ థైస్ చెప్పారు. తాము ఈ కణజాలాన్ని అతిసన్నని ముక్కలుగా కత్తిరించి.. వివిధ రసాయనాలు, రంగులతో కలిపి అత్యాధునిక ఇమేజింగ్ టెక్నాలజీతో పరిశీలించినప్పుడు.. ఇంటర్ స్టిటియం మార్గాలను గుర్తించామని తెలిపారు.

**అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది..**

శరీరంలో కొత్తగా ఇంటర్ స్టిటియం వ్యవస్థను గుర్తించిన నేపథ్యంలో.. శరీరంలో పలు రకాల సమస్యలు, వ్యాధులకు సంబంధించి సరికొత్త పరిశోధనలు జరిగే అవకాశముందని డాక్టర్ నీల్ థైస్ చెప్పారు. ముఖ్యంగా శరీరంలో కేన్సర్ ఒక చోటి నుంచి మరో చోటికి విస్తరించే అంశానికి సంబంధించి కచ్చితమైన వాస్తవాలు వెలుగు చూసే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా మనం వినియోగించే ఔషధాల పనితీరు కూడా ఈ వ్యవస్థ వల్ల ప్రభావితం అవుతుందని పేర్కొన్నారు. కణజాలాల మధ్య ద్రవంతో నిండి ఉన్న ఈ ఇంటర్ స్టిటియం నిర్మాణాలు.. మన నిత్య జీవితంలో శరీర భాగాలపై పడే ఒత్తిడి తట్టుకునేందుకు షాక్ అబ్జార్బర్లుగా పనిచేస్తాయని భావిస్తున్నట్టు తెలిపారు. అయితే తాము గుర్తించిన కొత్త వ్యవస్థను ఇంకా అధికారికంగా నిర్ధారించలేదని చెప్పారు.

**వైద్య శాస్త్రంలో భారీగా మార్పులకు అవకాశం**

కొత్త అవయవాల గుర్తింపుతో మానవ శరీర శాస్త్రం, వైద్య శాస్త్రాలలో చాలా మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కొత్త అవయవాలు పనిచేసే తీరు, ఇవి తమ చుట్టూ ఉన్న అవయవాలతో అనుసంధానమై ఉండడం, వాటి పనితీరును ప్రభావితం చేయడం వంటి అంశాల కారణంగా.. ఇతర అవయవాలకు సంబంధించిన అంశాల్లోనూ మార్పులు వస్తాయని స్పష్టం చేస్తున్నారు.

మిసెంటరీని విడిగా కొత్త అవయవంగా గుర్తించడం వల్ల పొట్ట, జీర్ణ వ్యవస్థల పనితీరు, సమస్యలు మారుతాయి. వాటికి వచ్చే వ్యాధులకు వినియోగించే ఔషధాలలో మార్పులు చేయాల్సి ఉంటుంది.

మిసెంటరీని ప్రత్యేక అవయవంగా గుర్తించిన నేపథ్యంలో.. ఇప్పటికే దీనిపై వైద్య విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించడం మొదలైందని, వైద్య పాఠ్య పుస్తకం గ్రేస్ అనాటమీలోకి కూడా మిసెంటరీ ఎక్కిందని శాస్త్రవేత్త కెల్విన్ కొఫె వెల్లడించారు.

ఇక ఇంటర్ స్టిటియం అనేది పూర్తి కొత్తగా గుర్తించిన అవయవం. శరీరంలో కణజాలాలు, అవయవాల మధ్య ద్రవ రూప రవాణా మార్గాలతో కూడిన ఈ వ్యవస్థ.. మన శరీరశాస్త్రం, వైద్య శాస్త్రాల్లో పెను మార్పులకు కారణమయ్యే అవకాశముంది. ఎందుకంటే మన శరీరంలో రక్తం, లింఫ్, ఇతర ప్రొటీన్లు, హార్మోన్ల రవాణా వంటి ఎన్నో కీలకమైన వ్యవస్థలు ఉన్నాయి. ఈ కొత్త పరిశోధన వాటికి సంబంధించి మార్పులకు కారణమవుతుంది.

శరీరంలో లింఫ్, రక్తం రవాణా మార్గాల ద్వారానే కేన్సర్, ఇతర వ్యాధులు ఒక చోటి నుంచి మరో చోటికి విస్తరిస్తున్నట్టుగా భావిస్తున్నారు. తాజాగా ఇంటర్ స్టిటియం కూడా ఇందులో చేరనుంది.

# స్కిన్ కేన్సర్ నిర్ధారణ, పరీక్షలు..

చర్మానికి కేన్సర్ ను నిర్ధారించడంలో మొదటి పని వైద్య పరీక్షలు చేయించుకోవడం. శరీరంపై ఉండే మచ్చల పరిమాణం, రంగులో తేడాను అప్పుడప్పుడు గమనిస్తూ ఉండాలి. ఏదైనా తేడా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. అత్యంత ప్రమాదకరమైన మెలానోమా కేన్సర్ ను గుర్తించడానికి వైద్యులు 'ఏబీసీడీఈ' పద్ధతిని కనిపెట్టారు.

ఏ– అసిమెట్రికల్ స్కిన్ లెసిన్ (చర్మంపై పెద్ద గాయం)

బీ– బార్డర్ ఈజ్ ఇర్రెగ్యులర్ (చర్మంపై ఉండే మచ్చల సరిహద్దుల్లో మార్పులు)

సీ– కలర్ (చర్మంపై ఎక్కడైనా రంగు మారిపోవడం)


డీ– డయామీటర్ (మచ్చల పరిమాణంలో తేడా.. మామూలు మచ్చలు ఒక రకంగా ఉంటే.. మెలానోమా వచ్చిన మచ్చలు మరో రకంగా ఉంటాయి)

ఈ– ఎన్ లార్జింగ్– (చర్మంపై మచ్చలు విస్తరించడం)

మన చర్మంపై ఈ రకమైన సమస్యలు కనబడితే అది కేన్సర్ అయి ఉండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మచ్చలు నొప్పిగా ఉండడం కూడా కేన్సర్ లక్షణమే. అయితే ఈ సమస్యలు కేవలం కేన్సర్ లక్షణాలు మాత్రమే కాదు. పలు ఇతర కారణాల వల్ల కూడా.. ఈ తరహా సమస్యలు వస్తాయి. అందువల్ల వైద్యులను సంప్రదించి.. తగిన వైద్య పరీక్షలు చేయించుకుని.. సమస్య ఏమిటనేది నిర్ధారించుకోవడం మంచిది.

**చర్మ కేన్సర్లకు పలు రకాల చికిత్సలివీ..**

ఫస్ట్ స్టేజ్ కేన్సర్లు, మెలనోమా కాని కేన్సర్లకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే నయం చేయొచ్చని మేయో క్లినిక్ వైద్యులు చెబుతున్నారు.




అయితే చర్మంపై ఉన్న గాయాలు, వాటి పరిమాణం, లోతు, వాటి స్థానం ఆధారంగా శస్త్రచికిత్సను నిర్వహిస్తారు.

ద్రవ నైట్రోజన్ తో చికిత్స

కేన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి లేజర్ చికిత్స

మెహ్స్ సర్జరీ.. తిరిగి మళ్లీ మళ్లీ వచ్చే తరహా చర్మ కేన్సర్లకు ఈ చికిత్సను ఉపయోగిస్తారు.

రేడియేషన్, కీమోథెరపీ చికిత్సలు

పలు రకాల ప్రభావవంతమౌన ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపడం, రోగనిరోధక శక్తిని పెంపొందించడం.

క్యూరటేజ్, ఎలెక్ట్రోడెసికేషన్ తదితర చికిత్సల ద్వారా కేన్సర్ కణాలను అంతమొందించడం.

నివారణ మార్గాలు..

చర్మకేన్సర్లకు ప్రధాన కారణాల్లో ఒకటి సూర్యరశ్మిలోని అతి నీలలోహిత కిరణాలు కాగా.. రెండోది కాలుష్యం.

ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు వీలైంత వరకు ఇంట్లోంచి బయటికి వెళ్లకూడదు. ఒక వేళ వెళ్లాల్సి వచ్చినా పొడవాటి దుస్తులు, తలకు టోపీ, కళ్లకు సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి.

శరీరంపై ఎండ పడే ప్రాంతాల్లో సన్ ప్రొటెక్షన్ క్రీమ్ రాసుకోవాలి. ముఖ్యంగా ఎస్పీఎఫ్ 25 లేదా అంతకన్నా ఎక్కువ ప్రమాణమున్న లోషన్లు రాసుకోవడం బెటర్

ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో బయట తిరగకుండా ఉండటమే మంచిది.

కలుషిత ప్రాంతాల్లో సంచరించినప్పుడు, చర్మం ఏదైనా రసాయనాల ప్రభావానికి గురైనప్పుడు వీలైనంత త్వరగా శుభ్రం చేసుకోవడం మంచిది.

# బ్రేకప్ గురించి క్లారిటీ ఇచ్చిన విశ్వక్



సినిమా సినిమాకీ భిన్న కథలను ఎంచుకుంటూ, తనదైన టాలెంట్ తో వరుస సినిమాలు చేసుకుంటూ దూసుకెళ్తున్నాడు విశ్వక్ సేన్. అతను నటించిన తాజా సినిమా లైలా. ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో విశ్వక్ లేడీ గెటప్ లో కనిపించనున్నాడు.రామ్ నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్లో విశ్వక్ సేన్ సరసన హీరోయిన్ గా ఆకాంక్ష శర్మ నటించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమాను విశ్వక్ తెగ ప్రమోట్ చేస్తున్నాడు. లైలా క్యారెక్టర్ తన కెరీర్లోనే బెస్ట్ గా నిలుస్తుందని చెప్తున్న విశ్వక్ రీసెంట్ గా తన బ్రేకప్ స్టోరీని వివరించాడు.టీనేజ్ లో ఉన్నప్పుడు ఒక అమ్మాయిని చూడగానే వెంటనే ఇష్టమొస్తుంది. ఆ టైమ్ లో దాన్నే సీరియస్ రిలేషన్షిప్ అనుకుంటాం. కానీ దాని గురించి తర్వాత ఎప్పుడు తలచుకున్నా నవ్వొస్తుందని, అలాంటి సిట్యుయేషనే తన లైఫ్ లో కూడా జరిగిందని విశ్వక్ తెలిపాడు. దాంతో పాటూ తనకు ఓ సీరియస్ లవ్ స్టోరీ కూడా ఉన్నట్టు విశ్వక్ వెల్లడించాడు.24 ఏళ్ల వయసులో తాను ప్రేమలో పడ్డానని, ఆ తర్వాత మూడున్నరేళ్లకు బ్రేకప్ అయిందని, బ్రేకప్ అయ్యాక ఎంతో బాధపడినట్టు చెప్పిన విశ్వక్, ఆ బాధ నుంచి బయటకు వచ్చాకే తన లైఫ్ లో ఫోకస్ గా ఉన్నానని, ఆ తర్వాత ఎవరి మీదా ఎలాంటి ఇష్టం కలగలేదని, టైమొచ్చినప్పుడు డైరెక్ట్ గా పెళ్లి చేసుకుంటానని విశ్వక్ వెల్లడించాడు.తన జీవితంలో ఎన్నో సందర్భాల్లో బాధ పడినట్టు చెప్పిన విశ్వక్, 27 ఏళ్ల వయసులో కూడా బాధతో ఏడ్చిన రోజులున్నాయని, బాధగా అనిపించినప్పుడు కన్నీళ్లు పెట్టుకుంటే ఆ బాధ నుంచి వెంటనే బయటకు వచ్చే అవకాశముంటుందని విశ్వక్ తెలిపాడు. ఇక సినిమా విషయానికొస్తే ఇప్పటివరకు లైలా నుంచి రిలీజైన కంటెంట్ ను బట్టి చూస్తుంటే ఈ సినిమా కోసం విశ్వక్ చాలా కష్టపడినట్టు స్పష్టమవుతోంది.

## మిర్నా మీనన్ యొక్క ఫ్యాషన్ నిజంగా ఆపలేనిది



## మాళవిక మోహనన్ అద్భుతమైన స్టైల్ స్టేట్‌మెంట్స్!



# మాళవిక ప్లేస్ కొట్టేసిన శృతి హాసన్..?





మలయాళ భామ మాళవిక మోహనన్ త్వరలో రాజా సాబ్ తో తెలుగు ఎంట్రీ ఇస్తుంది. ఐతే డైరెక్ట్ తెలుగు సినిమా చేయలేదు కానీ మాస్టర్ తో అమ్మడు తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. తమిళ్ లో ఇప్పటికే ఆడియన్స్ ని అలరిస్తున్న మాళవిక తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. ఇదిలాఉంటే లోకేష్ కనకరాజ్ తో మాస్టర్ సినిమా చేసిన మాళవిక ఆ టైం లోనే కూలీ సినిమా గురించి డిస్కషన్ వచ్చిందట. రజనీ కూతురిగా ముందు తననే అనుకున్నారని కాకపోతే ఆ ఛాన్స్ మిస్ అయ్యిందని అంటుంది మాళవిక. ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజినీతో కూలీ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో శృతి హాసన్ ఫిమేల్ లీడ్ గా నటుస్తుంది.రజిని కూతురిగా ఈ సినిమాలో శృతి హాసన్ కనిపిస్తుందని తెలుస్తుంది. ఐతే లోకేష్ ఈ పాత్ర కోసం ముందు మాళవికని అనుకున్నారని తెలుస్తుంది. ఐతే మరి ఆమెను ఎందుకు వద్దనుకున్నారో ఏమో కానీ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వచ్చి చేరింది. ఐతే శృతి హాసన్ ఈమధ్యనే లోకేష్ కనకరాజ్ తో ఒక వీడియో సాంగ్ చేసింది. ఆ కాంబినేషన్ సెట్ అవ్వడం వల్ల ఈ ఛాన్స్ వచ్చి ఉండొచ్చని అంటున్నారు.ఈమధ్య శృతి హాసన్ తన దాకా వచ్చిన ఛాన్స్ లను వదిలేస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమా ముందు శృతి హాసన్ నే హీరోయిన్ గా ఫిక్స్ చేయగా మధ్యలో ఏమైందో ఏమో కానీ ఆమె ప్లేస్ లో మృణల్ ఠాకూర్ ని తీసుకున్నారు. లాస్ట్ ఇయర్ ప్రభాస్ తో సలార్ 1 సినిమా చేసిన అమ్మడు నెక్స్ట్ తెలుగు సినిమా ఏది ఓకే చేయలేదు. తమిళ్ లో కూడా శృతి హాసన్ కేవలం కూలీ ఒక్కటే చేస్తుంది. అక్కడ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వస్తే.. ఇక్కడ శృతి ప్లేస్ లో మృణాల్ వచ్చింది. మరి శృతి కెరీర్ మీద అంత ఫోకస్ గా లేదన్న టాక్ ఎప్పటినుంచో వినిపిస్తుంది. అంతకుముందు ఏమో కానీ ఇప్పుడు కొత్త హీరోయిన్స్ చాలామంది ఆప్షన్స్ ఉన్నారు కాబట్టి ఆమెను లైట్ తీసుకునే ఛాన్స్ ఉంటుంది.